# కాలాన్ని జయించిన మహామనీషి
# గురజాడ వేంకట అప్పారావు



డా॥ వేదగిరి రాంబాబు

# కాలాన్ని జయించిన మహామనీషి
# గురజాడ వేంకట అప్పారావు


## డా॥ వేదగిరి రాంబాబు



**శ్రీ వేదగిరి కమ్యూనికేషన్స్**

బ్లాక్-6, ఫ్లాట్-10, హెచ్.ఐ.జి-1

బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్-500 044.

సెల్: 9391343916

**KALANNI JAYINCHINA MAHAMANEESHI**

**GURAJADA VENKATA APPARAO**

By

**Dr. Vedagiri Rambabu**


| | | |
|---|---|---|
| First Edition | : | 30th November 2014 |
| Published by | : | **Sri Vedagiri Communications**<br>HIG - I, Block-6, Flat 10<br>Baghlingampally<br>Hyderabad-44<br>Cell : 9391343916 |
| Copies available at | : | **Available in all leading Book shops** |
| DTP | : | **Manu Graphics**<br>1-8-430/3/A, Chikkadpally<br>Hyderabad - 500 020<br>Cell : 93 93 83 40 50 |
| Printed at | : | **Venu Graphics**<br>Opp: Fever Hospital lane<br>Nallakunta, Hyderabad - 500 020<br>Cell : 9246332717 |

# కాలాన్ని జయించాడు ఈ మహాకవి

తెలుగు ఆధునిక యుగకర్త గురజాడ వేంకట అప్పారావుగారు మనల్ని విడిచి వెళ్ళిపోయి వందేళ్ళయింది. ఇది బాధాకరమైన విషయమైనా, శతాబ్ది సంస్మరణ సంవత్సరం చేసుకోవడం వెనుక ఓ స్ఫూర్తి ఉంది.

వందేళ్ళయినా ఆయన తెలుగువాళ్ళ మనస్సులో అలాగే ఉన్నారు. ఇక ముందు ఉంటారు కూడా! అక్షరంతో సామాజిక రుగ్మతల్ని రూపుఎమాపవచ్చుని మనకి చెప్పారు. సంకల్పబలముంటే అనారోగ్యాలు అడ్డురావని నిరూపించారు. అందుకే అప్పారావుగారి అనారోగ్యానికి సంబంధించిన విషయాలకే పెద్దపీట వేయడం జరిగింది. ఎన్ని అనారోగ్యాలతో ఎంత తీవ్రంగా బాధపడుతూనే ఒంటి చేతితో భాషా సాహిత్యాలని ఆధునికతవైపు మళ్ళించి 'ఆధునిక యుగకర్త' అయ్యారు.

తెలుగు సాహిత్యంలో మకుటాయమానంగా వెలుగొందే కన్యాశుల్కం నాటకం ముత్యాలసరాలు, ఆధునిక కథలతో మనకి సాహిత్యంలో కొత్తదారిని చూపించారు.

అటువంటి మహనీయుణ్ణి మరోసారి స్మరించుకునే అవకాశం. అప్పారావుగార్ని అన్ని కోణాలలో చూద్దాం. అందరం స్ఫూర్తి పొందుదాం. ఈ విశేషాల్ని ముందుతరాల వాళ్ళకందించి, వాళ్ళూ ఈ స్ఫూర్తిని పొందేలా చూద్దాం. ఇక ముందు పుటల్లోకి వెళ్ళండి. శలవ్ –

మీ

**వేదగిరి రాంబాబు**

30-11-2014

# కాలాన్ని జయించిన మహామనీషి గురజాడ వేంకట అప్పారావు

గురజాడ వేంకట అప్పారావుకి తల్లిగర్భంలో ఉన్నప్పుడే తెలిసినట్లుంది. తాను పుట్టి ఎన్నో పనులను విజయవంతంగా చేయాలని! అందుకనేనేమో తల్లి గర్భంలో తొమ్మిది నెలలుండక ఏడవనెలలోనే జన్మించారనిపిస్తుంది.

మాతామహులు గొడవర్తి వేంకట కృష్ణయ్యగారింట్లో, యలమంచిలి తాలూకా ఎస్.రాయవరంలో కౌసల్య, వేంకటరామదాసు దంపతులకు 1862 సెప్టెంబరు 21న జన్మించారు అప్పారావుగారు. ప్రసవ సమయంలో కృష్ణయ్యగారు భయపడి వైద్యుల్ని పిలిపించగా, శిశువుని పరీక్షించి ఆరోగ్యంగానే ఉన్నాడన్నారట. ఇంత అర్భకుడు పెద్దయ్యాక తె లుగు జాతికే గర్వకారణమవుతాడని ఎవ్వరూ ఊహించి ఉండరు.

ఏడవనెలలోనే పుట్టడంతో చాలా తక్కువ బరువుండేవారు. సన్నగా ఉండేవారు. మితభాషి. సాధారణంగా శారీరక అనారోగ్యాలతో బాధపడేవారు మానసికంగా కూడా బలహీనులుగా ఉంటారు. కానీ అప్పారావుగారు శారీరకంగా ఎంత బలహీనంగా ఉన్నా, మానసికంగా చాలా దృఢంగా ఉండేవారు చిన్నప్పటి నుంచి.

అయిదేళ్ళు వచ్చినా అప్పారావుగారికి ఒళ్ళు చేయలేదు. వయసుకి మించిన ఆలోచనలు... చురుకుపాలు ఎక్కువ. ఆటలంటే ఎగిరి గంతులువేసేవారు. వాన నీళ్ళంటే సరదా! ప్రవహించే నీళ్ళను చూసినా, పూల మొక్కల్ని చూసినా ముచ్చటపడిపోయేవారు. తాతగారింటికి వెళ్ళినప్పుడు అక్కడి రైతుల జీవితాల్ని జాగ్రత్తగా గమనిస్తుండేవారుట!

జానపద కళల్ని చిన్నప్పటినుంచీ ఎక్కువగా చూస్తుండేవారు. ముఖ్యంగా తోలుబొమ్మలాటలంటే అప్పారావుగారికెంతో ఇష్టం. లోకమే పెద్ద పుస్తకమన్న ఆలోచన ఆయనకు బాల్యంలోనే రావడం విశేషం.

విజయనగరంలో గురజాడ అప్పారావుగారికి పాపయ్య, గిడుగు రామమూర్తి, వేంకట కృష్ణారావు మంచి మిత్రులు. కృష్ణారావు ఎంత లావో, అప్పారావుగారు అంత సన్నం.

అప్పారావు గారి గురించి మాట్లాడుతూ కృష్ణారావు “నాకు ఒక పౌను బుద్ధి అప్పారావుకి ఓ పౌను మాంసం దేవుడు ఎక్కువగా ఇచ్చి ఉంటే మేమిద్దరం కలిసి ముల్లోకాల్ని  జయించేవాళ్ళం” అనేవాడట నవ్వుతూ.

అప్పారావుగారికి చాలా తెలివిగల తమ్ముడుండేవాడు. ఆయన పేరు శ్యామలరావు. పద్దెనిమిదవ ఏటనే డిగ్రీ పూర్తిచేసి, అప్పారావుగారు అనుకున్నా చేయలేకపోయిన ‘లా’ని మద్రాస్‌లో చేస్తూ అనారోగ్యంతో ఇంటికొచ్చి మరణించాడు. అప్పారావు  అసలే అనారోగ్యవంతుడై ఈ దెబ్బ నుంచి కోలేకోలేక జబ్బున పడ్డారు.

అప్పారావుగారి డైరీలను పరీక్షించినప్పుడు 1895లో ఆయన అనారోగ్యం గురించి మొదటిసారిగా ఎక్కువగా రాసుకున్నారు. అంటే అప్పటికి అప్పారావుగారి వయసు కేవలం 33 సంవత్సరాలు. అప్పటి నుంచి ఆయన ఆరోగ్యం బాగా చెడిపోవడం ప్రారంభించింది. ఆయనని చూడనివారు ఛాయాపటాలలో వారి ముఖాన్ని చూసి, వారి దేహస్థితి గురించి తప్పకుండా తప్పుగా ఆలోచిస్తారు.

‘వెడల్పయిన నుదురు, చక్కని పెద్దకళ్ళు’ 9 అంకెలా ఉండే చెవులు, సోగగా కాస్త ఒంగినట్లున్నా ముక్కు, మృదువైన పెదాలు, వాటికింద కొంచెము వంపుతేరి స్ఫుటముగా ఉండే గడ్డము, వెడల్పు – పొడవు గల చెక్కిళ్ళు, పురుష లక్షణాలకు తగిన కనుబొమలు, మీసము– ఇవన్నీ ముఖానికి నిండుతనము, గాంభీర్యము కలిగించి,  అప్పారావుగారు దృఢకాయులు, ఆరోగ్యవంతులై ఉంటారనే భ్రమ మనకు కలుగుతుందన్నారు గిడుగు వేంకటసీతాపతి.

1895లో అప్పారావుగారు చెన్నపట్నంలో శస్త్రచికిత్సా నిపుణులుగా పేరుపొందిన డా॥బ్రౌనింగ్‌కి చూపించుకున్నారు. అప్పుడు 78 పౌండ్ల బరువు మాత్రమే ఉన్నారు. ఆ తర్వాతెప్పుడూ  కూడా 84 పౌనుల కన్నా ఎక్కువ బరువు తూగలేదు.

ఒకసారి అప్పారావుగారు, మహారాజా వారితో కలిసి గుర్రపుస్వారీ చేస్తూ వెలగాడ కొండ ప్రాంతానికి వెళ్ళారు. అప్పుడు అప్పారావుగారు గుర్రం దిగుతూ

పొరపాటున కింద పడ్డారు. దాంతో అసలే అర్భకులైన ఆయన మరింత బలహీనులయ్యారు. గొంతు కూడా దెబ్బతినడంతో కళాశాలకు వెళ్ళి పాఠాలు చెప్పడం కష్టమైంది. ఈ విషయాన్ని గ్రహించిన విజయనగర మహారాజా ఆనందగజపతి ఆయనను పాఠాలు చెప్పే బాధ్యత నుంచి తప్పించి, శాసన పరిష్కర్తగా నియమించారు. చరిత్ర ఉపాధ్యాయుడుగా కళింగదేశ చరిత్రని ప్రత్యక్షంగా తాము శాసనాలు చూసి రాయాలనుకున్నారు. అందుకు శాసనభాషను నేర్చుకున్నారు. విజయనగర, విశాఖపట్టణ ప్రాంతాలలోని శాసనాలన్నింటిని చూశారు. శాసనాలు చదివారు. కళింగ దేశచరిత్ర రాసారు. అది ప్రచురణకు నోచుకోకముందే రాసిన నోట్స్ మాయమైంది. ఎవరి చేతుల్లోకి వెళ్ళిందో, ఏమైందో ఇంతవరకూ తెలీదు. శాసనాలు చదవగలరు కాబట్టే రాజావారు ఆయనను శాసనపరిష్కర్తని చేసారు. ఆ రోజుల్లోనే అప్పారావుగారు 'కన్యాశుల్కం' నాటకాన్ని ప్రచురించారు కాబట్టే ఆనందగజపతిరాజావారికి అంకితమిచ్చారు. కన్యాశుల్క ఆచారానికి చలించిపోయిన రాజావారు దాన్ని నిషేధించడానికి బ్రిటీష్‌వారి సాయంతో శాసనాన్ని తీసుకురావడానికి శతవిధాలా ప్రయత్నించారు. కానీ కుదరలేదు. ఆ సందర్భంలో రాజావారు మూడు సంవత్సరాలలోపు ఎంతమంది పిల్లల్ని దారిద్రబాధ భరించలేక, డబ్బుకోసం అమ్మకున్నారన్న వివరాల్ని సేకరింపజేసారు. 5,4,3,2,1 సంవత్సరాల ఆడపిల్లల్నే కాక అప్పుడే పుట్టిన, గర్భంలో వున్న పిల్లల్నీ అమ్ముకుంటున్నారని సేకరించిన వివరాలు, యవ్వనంలోనే భర్తని కోల్పోయి, పిల్లలతో పుట్టింటికి చేరి మేనత్తలు కూడా, అప్పారావుగారు స్ఫూర్తి నివ్వడంతో 'కన్యాశుల్కం' గోల అందరికి అర్థం కావాలని మాట్లాడుకునే భాషలోనే రాసారు. తమ పేరు పక్కన 'రచయిత' అని కాక 'శాసనపరిష్కర్త' అని పెట్టుకున్నారు. ఆ తర్వాత ఆనందగజపతిరాజు అప్పారావుగార్ని కార్యదర్శిగా నియమించుకున్నారు.

ఆనందగజపతిరాజు మరణం కూడా అప్పారావుగారిని బాగా కుంగదీసింది. ఆనందగజపతిరాజు చనిపోతూ తల్లి రాజేశ్వరీరాణిగారికి తన మేనల్లుడిని పెంచుకోవడానికి హక్కునిస్తూ విల్లు రాసాడు. ఎందుకనంటే అప్పటికే రాజావారికి భార్య చనిపోయారు, పిల్లలు లేరు. అందుకలా తల్లికి విల్లు రాసారు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Kalanni+Jayinchina+Mahamaneeshi+Gurajada+Venkata+Apparao**

* * *